
# వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులూ తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడి యెట్ ఎడ్యుకేషన్ కమీషనర్ కృష్ణ ఆదిత్య



*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి)*

వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారు మూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమ న్వయంతో మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

గురువారం | 20 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6




# తెలంగాణ విద్యావ్యవస్థలో... పెనుమార్పులు

## నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

## బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ కమిషనర్ కృష్ణ ఆదిత్య

*ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి*

తెలంగాణ విద్య వ్యవస్థలో ప్ర తిష్టాత్మకమైన మార్పులు తీసు కురావడం కోసం ప్రయో గాత్మ కంగా అడుగులు వేయడం జ రుగుతుందని ఈ క్రమంలోనే నాణ్యమైన విద్య అందించే దుకు రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్స్ ఏర్పాటు చేయ డం జరుగుతుందని ఇంటర్మీడి యట్ బోర్డ్ ఎడ్యుకేషనల్ కమి షనర్ కృష్ణ ఆదిత్య స్పష్టం చే శారు.సమీకృత గురుకుల పాఠ శాల (యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ) స్థల సేకరణ పై సెక్రటరీ బోార్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యు కేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య బుధవారం అదిలాబాద్ కలెక్టరే ట్ కు చేరుకున్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభిన వ్, ఆసిఫాబాద్ అదనపు కలె క్టర్ దీపక్ తివారీ పూల మొక్క లు అందించి స్వాగతం పలికా రు.అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో స మావేశం నిర్వహించి అదిలా బాద్ రూరల్ నిషాన్ ఘాట్ ను పరిశీలిం చారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కృష్ణా ఆదిత్య మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థలో ప్రతిష్టాత్మక మైన మార్పులు తీసుకురావ డం కోసం ప్రయోగాత్మకమైన అడుగులు

మిగతా 2 లో...



# ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలి.

*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి )*

పన్ను వసూలును వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ పట్టణంలో వివిధ కాలనీలలో జరుగుతున్న పన్నుల వసూలు, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్తి పన్నుతో సహా అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించాలని వ్యాపారస్తులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వాణిజ్య లైసెన్సులను పునరుద్ధరించుకోవాలన్నారు. సకాలంలో పన్నులను చెల్లించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దివ్యగార్డెన్ సమీపంలోని అర్బన్ పార్కును పరిశీలించి పార్కు అభివృద్ధికి పలు కీలక సూచనలు చేశారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా పార్కును తీర్చిదిద్దాలన్నారు. పార్కు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా ఏల్పుల శంకర్ స్మారకర్థం క్రికెట్ జెర్సీలు ఆవిష్కరణ...

*బెల్లంపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)*

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు చేతుల మీదుగా క్రీ.శే. ఏల్పుల శంకర్ స్మారకర్థం వారి కుమారుడు యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్ తో కలిసి క్రికెట్ జెర్సీలను ఆవిష్కరణ చేసి కన్నెపల్లి మండలం జన్కాపూర్ గ్రామ యువకులకు అందజేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చిలుముల శంకర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిమంద రమేష్, సరంగి శంకర్ , తాండూరు మండల అధ్యక్షుడు ఎం.డి ఈసా మరియు క్రీడాకారులు పాల్గొన్నారు...



# ఎమ్మెల్సీ బరిలో సిర్పూర్ ఆడబిడ్డ

## న్యాయవాది మెతుకు హేమలత

*సిర్పూర్(టి) ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20,*

తుకు హేమలత పటేల్, బుధవారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ,కరీంనగర్ లో అడ్వకేట్ వృత్తి లో ఉంటూనే సామాజిక కార్యమాల్లో పాల్గొంటూ హేమలత ఫౌండేషన్ ద్వారా గత ఐదు సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ సమాజంలోని పేద, బడుగు బహీనవర్గాలకు సేవలు అందిస్తున్నాను.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేళ, విద్య, ఉపాధి, ఉపాధ్యాయ సంక్షేమం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడే సమర్థమైన నాయకత్వం అవసరమైంది. పట్టభద్రుల హక్కులను కాపాడేందుకు, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి, నిరుద్యోగ యువతకు అవకాశాలు పెంచేందుకు నేను సిద్ధంగా ఉన్నానుప్రభుత్వం హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి పై పోరాటం మహిళ

మిగతా 2 లో...



# తెలంగాణ విద్యావ్యవస్థలో పెనుమార్పులు

## వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి





(మొదటి పేజీ తరువాయి...)

కార్యాచరణ రూపొందించుకోవాలని, రానున్న వేసవిలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చూడా లని కమీషనర్ కృష్ణ ఆదిత్య అన్నారు.ఇందుకు సంబంధిం చి జిల్లా యంత్రాంగం కార్యాచ రణ ప్రణాళికను సిద్ధం చేయా లన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు, కరెంట్ కోతల కు సంబంధించి గతంలోని అనుభ వాలను పరిగణనలోకి తీసుకు ని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని అవాసాలలో అ న్ని చర్యలూ తీసుకోవాలని అన్నారు. బోరు బావుల ఫ్లషిం గ్, ఇతర నిర్వహణ పనులు ముందుగానే చేపట్టాలన్నారు. వేసవి ప్రభావం ఇప్పటి నుండే ప్రారంభమైందని, మే, జూన్ లో భూగర్భ జలాలు అడుగంటి పోవడం వంటి అంశాలు కారణంగా నీటి ఎద్దడి ఎక్కువ ఉం డే అవకాశం ఉందని, కావున పక్కాగా ప్రణాళికలు సిద్ధం చే సుకోవాలని సూచించారు.అ లాగే మున్సిపల్ ప్రాంతాల్లో తా గునీటి సమస్య , కరెంట్ సరఫ రాలో అంతరాయం తలెత్తకుం డా చూడాలని చెప్పారు.

## ఎమ్మెల్సీ బరిలో సిర్పూర్ ఆడబిడ్డ

(మొదటి పేజీ తరువాయి...)

రక్షణ సంక్షేమం అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని.పట్టభద్రుల కోసం జిల్లాల వారిగా ప్రతి 3 నెలలకు ఒకసారి నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని,యువతను మండలాల వారిగా క్రీడారంగం లో ప్రోత్సహించడంప్రభుత్వ పోటీ పరీక్షల కు ఉచిత శిక్షణ అందించి వారిని అన్ని పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి విధంగా కార్యక్రమాలు చేపడతాననిజిల్లాలలోకి IT కంపెనీలా స్థాపనకు కృషి చేస్తూ మహిళ పట్టభద్రుల కోసం కుటిరా పరిశ్రమలను స్థాపించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్య ల పై చట్ట సభలో పోరాటం వారికి తగిన న్యాయం చేస్తాననిపట్టభద్రులకు అవసరం వున్నా ప్రతి చోట ఉన్నత విద్యా కోసం కళాశాలను స్థాపించిన్యాయవాదుల సంక్షేమం మరియు సమస్య ల పై పోరాటం పట్టభద్రుల అభివృద్ధికి కోసం ప్రైవేట్ మరియు ప్రభుత్వం అను సంధానంతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పట్టభద్రులు ఏ రంగంలో వున్నా వెన్ను తట్టి ప్రోత్సహిస్తాను ప్రతి పట్టభద్రుడి కి జవాబుదారినిగా ఉండి వారి సంక్షేమం నిత్యం పాటు పడుతాను మహిళ అభ్యర్థి గా మహిళల సంక్షేమం తో పాటు మహిళ శక్తిని సమాజం కు తెలిసేవిధంగా చేస్తానని. ఈ ఎన్నికలు పట్టభద్రుల భవిష్యత్తును నిర్దేశించనున్నాయి అని అన్నారు. మీ విలువైన తొలి ప్రాధాన్యత ఓటు (1) మెతుకు హేమలత పటేల్ గారికే వేసి, పట్టభద్రుల హక్కులను పరిరక్షించండి. మీ మెతుకు హేమలత పటేల్ (న్యాయవాది) పట్ట భద్రుల ఏం ఎల్ సి స్వాతంత్ర్య అభ్యర్థి.





(మొదటి పేజీ తరువాయి...)

వేయడం జరుగుతుందని, ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రెండు సంవత్సరాలలో నిర్మిం చి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం లక్ష్యం కాగా, ఈ సందర్భంగా బుధవారం కమీష నర్ కృష్ణాదిత్య ఉమ్మడి అది లాబాద్ జిల్లా కలెక్టర్లతో సమా వేశం నిర్వహించి మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సమీకృత గురుకుల పాఠశాల కు అవసరమైన స్థలాల సేకర ణ వేగవంతం చేసి రేపటి లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించతలపెట్టిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సము దాయం కోసం అదిలాబాద్ రూరల్ నిషాన్ ఘాట్ లో స్థలాన్ని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల తో కలిసి క్షేత్రస్థా యిలో ఈ ప్రాంతాన్ని సందర్శిం చి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతా వరణం తదితర అంశాలను పరిశీలించారు. 20 ఎకరాల స్థ లం సమగ్ర వివరాలతో ప్రతిపా దనలు పంపాలని నిషాన్ ఘా ట్ లో 38 వ సర్వే నెంబర్ లో 20 ఎకరాల భూమిని సోషల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ వింగ్ కు (ఈఈటిజిఈడబ్లుఐడిసి) ను, నిర్దేశిత గడువులోగా పనులు ప్రారంభించే లా ప్రణాళికలు తయారు చేసి , ఎక్కడైతే స్థలా ల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చే యాలని ఆదేశించారు. ప్రతి పాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఛాం బర్ లో కమిషనర్ మాట్లాడు తూ ఇంటర్మీడియెట్ విద్య పై సమీక్షిస్తూ సీసీ కెమెరాలు గురించి, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ సజా వుగా జరగడం, థియరీ ఎగ్జా మ్స్ ను పకడ్బందీ గా నిర్వ హించాలని డిఐఈ ఓ సి.రవీం దర్ కుమార్ ను ఆదేశించారు. ఏజీ ఎంసీ జిల్లా అధికారులతో కళాశాల లో హాజరు శాతం, స్లి ప్ టెస్టులు, అడ్మిషన్ డ్రైవ్ గు రించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు క లెక్టర్ శ్యామలాదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్, ఉమ్మడి జిల్లా ఇంజనీ రింగ్ వింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త ఆదేశా ల మేరకు ఉజ్వల భారతదేశం కోసం ప్రధానమంత్రి పాఠశాల లు (పీఎం శ్రీ)కార్యక్రమం లో భాగంగా అధికారులు విద్యార్థు ల కోసం క్షేత్ర పర్యటనలు (ఫీల్డ్ ట్రిప్స్) ప్లాన్ చేశారు. దీనిలో భాగంగా బుధవారం గుడిహ త్నూర్ లోని ప్రభుత్వ మోడల్ స్కూల్, ఉన్నత పాఠశాల, యాపాల్ గూడ విద్యార్థులు ఉట్నూర్ లోని ఐటిడిఏ ఉద్యా న నర్సరీని సందర్శించారు. వీరికి ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్ వివి ధ రకాల పంటలపై అవగాహ న కల్పించారు. మనం తినే ఆహారాన్ని, రైతులను గౌరవిం చాలని, రైతులు ఆరుగాలం కష్టపడితేనే మనకు ఆహారం లభిస్తుందని, రైతుల గొప్పత నాన్ని అందరూ తెలుసుకోవా లని ఈ సందర్భంగా కోరారు. విద్యార్థులు అడిగే పలు ప్రశ్న లకు సందీప్ కుమార్ సమాధా నాలు ఇచ్చారు. రోజువారి ఆహారంలో పండ్లు కూరగా య ల పాత్ర చాలా ప్రాముఖ్యమైన దని ఆరోగ్య సంరక్షణలో పం డ్లు, కూరగాయలు ఆకుకూర లు ఎంత గానో ఉపయోగపడ తాయని తెలిపారు. మామిడి, జామ, నిమ్మ, మునగ, సపోటా తోటల్లో తిరుగుతూ విద్యార్థు లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ కాలేజీ గుడిహత్నూర్ ప్రిన్సిప ల్, యపాల్ గూడ హైస్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, 500మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొ న్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ నుండి కాంగ్రె స్ లో చేరికలు

**కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు**



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి)**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అం దించాలని ఆదిలాబాద్ అసెం బ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం, ప్రజా సేవా భవన్లో జరిగిన చేరికల కార్క్రమ◌ానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు లోక ప్ర వీణ్రెడ్డి, బూర్ల శంకరయ్య, సా యబ్రావు ఆధ్వర్యంలో బీజేపీ నుండి రామాగౌడ్, విఠల్గౌడ్, జగదీశ్వర్గౌడ్, సాగర్ గౌడ్, వే ణుగో పాల్, ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే రాహు ల్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి వాడ నుండి బీఆర్ఎస్కు చెం దిన చంద్రకాంత్, అడ్వకేట్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో న్యాయ వాది జాదవ్ రవికిరణ్ హస్తం తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీని వాసరెడ్డి కండువాలు కప్పి పా ర్టీలోకి సాదరంగా స్వాగతిం చారు. కష్టపడి పనిచేసిన వారి కి కాంగ్రెస్లో తప్పకుండా గు ర్తింపు ఉంటుందని, స్థానిక సం స్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచే యాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ ఆవుల వెంకన్న,నాయకులు కొండూరి రవి, మానే శంకర్, ఎం.ఏ క య్యుమ్, అశోక్, రాహుల్ జమ్దడే, వసంత్, అడ్వకేట్ భావన సింగ్ ఠాకూర్ తదిత రులు పాల్గొన్నారు.

# బ్యాంకులు మెరుగైన సేవలు అందించాలి






**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిం చు వివిధ రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సం ఘాలకు, రైతులకు అందించు రుణా ల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాం కులో అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా పొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ 2025–26 సంచికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, ఆర్బిఐ ఎల్బీఓ దేవ్ జిత్ బారువ, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి





**నార్నూర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )**

మండలంలోని తడిహడప్నూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలను బుధవారం మరాఠసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని ఖుష్బూ గుప్తా మరియు డిఎం అండ్ హెచ్ఓ నరేందర్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. రక్తదాన శిబిరంలో నార్నూర్ సీఐ రహీమ్ పాషా మరియు గ్రామ ప్రజలు ఉద్యోగులు మార్కెట్ సభ్యులు మహిళలు రక్తదానం 100/100 ప్యాకెట్ల రక్తదానం చేయడ జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుకర్ ఉప సర్పంచ్ విష్ణు సార్ మేడి దుర్గ పటేల్ మేస్రం శేఖర్ నాగ రావు మానే సంతోష్ రవి కేంద్ర మాధవ్ విశాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## కనకాపూర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు






**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలములోని కనకాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చౌరస్థాలో ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పాలాభిషేకం చేశారు.యూత్ సభ్యులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మొఘలుల దండయాత్రల నుంచి భారత భూభాగాన్ని కాపాడిన మహనీయుడని కొనియాడారు .అనంతరం గ్రామస్థులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మేకల రాజేంధర్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ చిన్నపోతన్న,విడిసి సభ్యులు దూలం శ్రీనివాస్,సాతంరాజు,వేణుగౌడ్, తిప్పని రమేష్ ,మట్టేరి నరేష్,రమేష్, రా కేష్,మధుసుధన్,ప్రవీణ్,ప్రశాంత్,శ్రీనివాస్,విగ్నేష్,బాలాజీ, బన్నిగౌడ్ నైనం సంతోష్ గ్రామ యూత్ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గోన్నారు.

## బజార్ హత్నూర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చౌరస్థాలో ఉన్న శివాజీ మహారాజ్ విగ్రహ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి పాలాభిషేకం చేశారు.యూత్ సభ్యులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మొఘలుల దండయాత్రల నుంచి భారత భూభాగాన్ని కాపాడిన మహనీయుడని కొనియాడారు .అనంతరం గ్రామస్థులతో కలిసి శోభ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ బజరంగ్ దళ్ యూత్ మరియు గ్రామ ప్రజలు నాయకులు గ్రామ పెద్దలు పిల్లలు అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ వేడుకలను ఘనంగా నిర్వహించారు

## సేవాలాల్ జయంతి విజయవంతం చేయాలి



**నార్నూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి )**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 24 వ తేదీన నిర్వహించనున్న సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జయంతి ఉత్సవ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్ మండలంలోని ఏంపల్లిలో జయంతి ప్రచారం నిర్వహించారు. సమాజ బంధువులు అధిక సంఖ్యలో పాల్గోని జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ ఆడే, vtda చైర్మన్ దిగంబర్ ఆడే, యశ్వంత్ రావు చవాన్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వసంత్ ఆడే, పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, జాదవ్ కైలాస్ డైరెక్టర్, AIBSS జనరల్ సెక్రెటరీ దిలీప్ రాథోడ్, చవాన్ ప్రకాష్, మాజీ సర్పంచ్ విష్ణు, గోవింద్, భారత్ పవర్, రాములు నాయక్, సాహన్ సింగ్, కారోబారి సురేష్, బాబూలాల్, ప్రేమ్ సింగ్ టీచర్, మనోహర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతిని జాతీయ సెలువు దినంగా ప్రకటించాలి



**నార్నూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి )**

హిందూ వృదయ సామ్రాట్ వీర్ ఛత్రపతి మహారాజ్ జయంతి రోజున జాతీయ సెలువు దినంగా ప్రకటించాలని నార్నూర్ బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్వరాజ్యానికి ప్రతిరూపం హిందూ రాష్ట్రానికి ప్రేరణ నేటి తరానికి మార్గదర్శి మొఘల్ సామ్రాజ్యం నుండి దేశాన్ని కాపాడినా ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ప్రతి భారతీయునికి మార్గదర్శనమే అని పేర్కొన్నారు జయంతి వేడుకలలో బిజెపి నాయకులూ జిల్లా కార్యవర్గ సభ్యులు చాళుర్కర్ ప్రకాష్ జిల్లా నాయకులూ జ్ఞానోబా పుష్కర్ జాదవ్ రాహుల్ జాదవ్ మాహేందర్ సావన్ ధర్మరక్షక్ శ్రీకాంత్ కపిల్ శివాజీ మహారాజ్ భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉన్నతికరణకు ప్రత్యేక చర్యలు



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి )**

అంగన్వాడీల ఉన్నతీకరణకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. అంగన్వాడీల అభివృద్ధి, ఉన్నతీకరణ, తదితర అంశాలపై సంక్షేమ శాఖ జేడి బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు అంగన్వాడీలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రతి అంగన్వాడి కేంద్రాలలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో సిడిపిఓ నాగలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడుగా రితీష్ రాథోడ్

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి)*



బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడి గా రితీష్ రాథోడ్ నియ మితు లయ్యారు.భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా మాజీ ఎంపి కీ శే రమేష్ రాథోడ్ తనయుడు రితేష్ రా థోడ్ నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఉట్నూ ర్ కు చెందిన రితీష్ రాథోడ్ ని బిజెపి జిల్లా అధ్యక్షుడిగా అది ష్టానం ప్రకటించడం పట్ల గిరిజ నుల్లో హర్షం వ్యక్తం అవుతుం ది. ఈ సందర్భంగా రితీష్ రా థోడ్ కి పలువురు శుభాకాంక్ష లు తెలిపారు.

## సిపిఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడిన ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి



*కడెం, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):*

మండలంలోని పాండావపూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ లో భాగంగా విధు లు నిర్వహిస్తున్న దస్తురాబాద్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గోకుల్ దాస్ కు,ఒక్కసారిగ గుండె పోటు (హార్ట్ ఎటాక్) వచ్చి కుప్ప కూలిపోయాడు. వెంటనే అక్కడ విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది కడెం ఎస్సైకి ఫోన్ ద్వార సమాచారం అం దించడంతో కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి హుటాహుటిన చెక్ పోస్ట్ వద్దకు చేరుకొని హెడ్ కా నిస్టేబుల్ గోకుల్ దాస్ కు సిపి ఆర్ చేసి ప్రాణాన్ని కాపాడారు. పోలీస్ వాహనంలో ఖానాపూ ర్ ఆసుపత్రికి తరలించారు. అ క్కడ వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం నిర్మ ల్ ఆసుపత్రికి అంబులెన్సులో తరలిస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపులో భాగస్వాములు కండి

### ఖానాపూర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కుమార్ యాదవ్

*కడెం,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):*

బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు లో ప్రతీ ఉపాధ్యాయు లు బాగ స్వాములు కావాలని ఖానాపూర్ నియోజకవర్గం, కడెం మండలంలో ఖానాపూర్ అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్, బీ జేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ మహేందర్ తో కలిసి కడెం మండల అధ్య క్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కుమార్ యాదవ్ మాట్లాడుతు ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య గెలుపు ఖాయ మైందని ఆ గెలుపులో ప్రతి టీచర్ భాగస్వామ్యం ఉండాల ని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రె స్ ప్రభుత్వం ఉపాధ్యాయుల ను మోసం చేశాయని అన్నా రు. జీవో 317 బాధితులకు న్యాయం చెయ్యకుండా కాల యాపన చేస్తున్న రేవంత్ స ర్కార్ కు ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో బుద్ధి చెప్పాలి అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా తీరని అన్యాయం జరుగు తుం దని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మల్కను గెలిపించుకుందాం అన్నా రు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మణ్, వెంకటేష్, ఉపేందర్, మనోజ్, బిజెపి నాయకులు రవీందర్, అనిల్ రావు, సత్తన్న యాదవ్,రవీందర్ రెడ్డి, లింబాద్రి,కృష్ణ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి )*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల గుండా భారీ బైక్ ర్యాలితో వెల్లి, శివాజీ చౌక్ లోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు పాటిపడి, 17 సంవత్సరాల పిన్న వయసులోనే మొఘల్ సామ్రాజ్యంను గడగడలాడించిన శి వాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలనీ సూచించారు. దేశం కోసం ధర్మం కో సం తన చివరి ఊపిరి వరకు పోరాడి న శివాజీ మహారాజ్ ను గుర్తుచేస్కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. ఛత్రపతి శివాజీ కుమారుడు శ్రీ శంబాజి మహారాజ్ వారి పోరాట ప టిమను కూడా గొప్పదని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సే వా సమితి అధ్యక్షుడు మెడిసెమ్మ రా జు, తెలంగాణ ప్రాంత గోసేవా ప్రము ఖ్ వెంకటేశ్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు రితీష్ రాథోడ్, అయ్యన్న గారి భూమయ్య, బీజేపీ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు చిన్నయ్య, బీట్లింగ్ నవీన్, నరేందర్, శంకర్ పతి,పద్మాకర్, తో పాటు పట్టణ, మం డల బీజేపీ నాయకులు కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉదారత

*బోథ్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )*



బోథ్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల జూనియర్ కాలేజీలో దేవరాజ్ అనే వ్యక్తి ఇంగ్లీష్ బోధించే లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధిస్తూ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్ సిబ్బంది, బోథ్ మండల టీచర్లు, మానవత్వ మనస్సులతో ఆర్థిక సహాయాన్ని అందించారు. ముఖ్యంగా తమ తోటి సహచర మిత్రుని మరణంతో కొంత కలత చెందారు. దీంతో బుధవారం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సహచర బృందం ఆయన కుటుంబ దీనస్థితిని తెలుసుకొని తలా కొంత పోగుచేసి సుమారు ఒక లక్ష 50 వేల రూపాయలను మరణించిన దేవరాజ్ కుటుంబానికి ఆర్థిక ఆసరాను అందజేశారు. దీంతో ఉపాధ్యాయుల ఉదార మానవత్వ ఆర్థిక సహాయానికి తోడ్పాటు అందించిన తీరుకు పలువురు ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే తలా కొంత పోగుచేసి లెక్చరర్ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఆలోచన, మంచి విషయమని, ఉదార స్వభావాన్ని, మానవత్వ మంచి మనస్సు లకు మండల వ్యాప్తంగా జనాలు వారి సేవను కొనియాడుతున్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*బోథ్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )*





బోథ్ మండల కేంద్రంలోని స్థానికశిశు మందిర్ పాఠశాలలో బుధవారం ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గె రిల్ల యుద్ధ తంత్రంతో విదేశీయులకు ముచ్చెమటలు పట్టించిన వీర యోధుడు చత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. ముఖ్యంగా మరాఠా ప్రజలను ఏకం చేసి ఐకమత్యంతో మెలిగెల చేసిన గొప్ప వీరుడని కొనియాడారు. అలాగే అన్ని మతాలను సమానంగా చూసిన గొప్ప పరమత సహనాన్ని చూపిన సామ్రాట్ చత్రపతిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. మరాఠా, హిందూ సామ్రాజ్యానికి పునాదివేసిన దార్శనిక నాయకుడు, అతని అసాధారణ నాయకత్వం, సైనిక నైపుణ్యం, భారతీయ చరిత్రకు ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తినిస్తుందని, హిందూ సంస్కృతిని రక్షించడానికి, భక్తి విలువలు పెంపొందించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు సుహాసిని రెడ్డి

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )*

ఈనెల 27వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎ మ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్య ర్థుల గెలుపు కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పట్టభద్రుల తోపాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ చి ట్యాల సుహాసిని రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవా రం కైలాస్ నగర్ లోని తన ని వాసంలో ఏర్పాటుచేసిన విలే కరుల సమావేశంలో ఆమె మా ట్లాడుతూ అన్ని రంగాల్లో విఫ లమైన అధికార కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడి గే నైతిక హక్కు లేదని ఆమె పేర్కొన్నారు. దేశంలో ప్రగతి కోసం, ప్రజల కోసం వికసిత భారత్ లక్ష్యంగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అభ్యర్థులైన మల్కా కొముర య్య, అంజి రెడ్డి లకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని ఆమె కోరారు. రాబో యే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఆమె స్ప ష్టం చేశారు. ఆచరణలో అమలు కాని హామీలతో పాటు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని నిలుపుకోలేదని ఆమె విమర్శించారు. ప్రతి దే వుని మీద ఒట్టు వేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు 30 శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వలేద ని ఆమె ఎద్దేవ వేశారు. బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు క ల్పిస్తానని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నెరవేర్చ డంలో పూర్తిగా విఫలం చెందా రని ఆరోపించారు. పైగా బీసీ కులగనలలో శాస్త్రీయ భద్రత లేకపోవడం వలన లక్షలాది మంది పేర్లు కులగననలో గల్లం తయ్యానని, గల్లంతు పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఆమె విమర్శిం చా రు. ఏది ఏమైనప్పటికీ ప్రశ్నిం చే గొంతుకలుగా పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్య ర్థుల గెలుపుకోసం పార్టీ నాయ కులు కార్యకర్తలతో కలిసి ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృ తంగా ప్రచారం చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విలేక రుల సమావేశంలో బిజెపి జి ల్లా అధికార ప్రతినిధి సైలేంద్ర శివయ్య ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు గందే విజ య్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు అల్లూరు నారాయ ణరెడ్డి, రైతు విభాగం నాయకు లు చింతల పల్లి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జనహిత అన్నపూర్ణ 314 వ సారి అన్నదాన కార్యక్రమం

### శివిని ఆమని జ్ఞాపకార్థం అన్నదానం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 314 వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 314 వ సారి దాత కీ.శే. శివిని ఆమని తృతీయ మాసం సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భర్త అరుణ్ కుమార్ కుమార్తెలు సోని,రుచిత, కమలేష్ కుమారి,మను మరాండ్లు తాశి, శాన్వీ, రియా, ఆద్య మనుమడు విఘ్నేష్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ హోటల్ యూనియన్ అధ్యక్షుడు రేగుంట రాజలింగు దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక వినిపించాలంటే... బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)**

శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజున బెజ్జూర్, దహేగాం, పెంచికల పేట్ సిర్పూర్ మండలాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య ను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. సమావేశానికి మండల అధ్యక్షులు లావణ్య, ధనుంజయ్, జాడి తిరుపతి, రాజేష్ ఆధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి, అశోక్ ఆర్యా, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లొద్దిగూడ గ్రామాన్ని సందర్శించిన అధికారులు

**జైనూర్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**



కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని దబోలి పంచాయతీలో గల మారుమూల గ్రామమైన లొద్దిగూడ కొలం గిరిజన గ్రామాన్ని జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, అధికారులు సందర్శించారు. ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకుండా ద్విచక్ర వాహనంపై కాలినడకన వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లొద్దిగూడ గ్రామంలో నీటి సమస్య పరిష్కరిస్తామని ఏ సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. లొద్దిగూడ గ్రామానికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనం కొద్ది దూరంలో వెళ్లి ఆ తర్వాత కాలినడకన వెళ్లాల్సిందే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో తో పాటు అధికారులు ఆ గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్రం వచ్చి ఎన్నో సంవత్సరాలైనా తమ గ్రామానికి సరిగా రోడ్డు లేదని సౌకర్యాలు లేవని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలపై అధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అధికారులు ప్రజలకు తెలిపారు. ఆ గ్రామానికి వెళ్లిన వారిలో ఎంపీడీవో తో పాటు మండల పంచాయతీ ఇంచార్జ్ అధికారి మోహన్ పంచాయతీ కార్యదర్శి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ నగర్ లో నివాసముంటున్న భూపతి అప్పలరాజు వాళ్ల తండ్రి భూపతి రాము ఇటీవల గుండెపోటుతో చనిపోయారు. విషయం తెలుసుకున్న చైతన్య హైస్కూల్ 2005 -06 బ్యాచ్ కి చెందిన బాల్యమిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సాయంగా వారి కుటుంబానికి రూ.20వేలు పోగుచేసి బుధవారం అందజేశారు. భవిష్యత్ లోనూ స్నేహితుని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అప్పలరాజు స్నేహితులను రామకృష్ణాపూర్ పట్టణ వాసులు అభినందించారు.




# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు డిమాండ్

**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19**



సిర్పూర్ టి మండలంలోని పారిగాం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జై శివాజీ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19 న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, గతంలో తాను అసెంబ్లీ సాక్షిగా ఈ విషయాన్ని లేవనెత్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19ని సెలవుదినంగా ప్రకటించి, అధికారికంగా జయంతిని నిర్వహించాలని డిమాం డ్ చేశారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో హైందవ ధర్మ పరిరక్షణ కోసం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కర్య క్రమంలో అరే కుల సంఘం మండల అధ్యక్షులు చన్క పురే శంకర్, గౌరవ అధ్యక్షులు ఎల్ములే శంకర్, ఉపాధ్యక్షులు బోట్టుపల్లి మోహన్, శ్యామ్ రావ్, ఎల్ములే కిషోర్, భరత్ రమేష్ భగవాన్, అశోక్, ఎల్ములే గణేష్, తోర్ రవీందర్,మానెపల్లి డో నూ, టుస్సే దౌలత్, వొడ్డేటి.నానయ్య, ఎల్ములే నందాజీ, పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని పంచాయతీలల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

### ఆదేశించిన ఎంపీడీఓ.రమేష్



**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి19 (ప్రజాజ్యోతి)**

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం అందవేల్లి గ్రామ పంచాయతీలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నౌగడే మావయ్యకు సంబంధించిన నీటి నిలువ ఉంటా (ఫారం పండు) పనిని ప్రారంభించిన మండల పరిషత్తు అభివృద్ధి అధికారి రమేష్, అనంతరం వారు తెలుపుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమ అధికారి బుచ్చన్న, సాంకేతిక సహాయకురాలు రమాదేవి, పంచాయతీ కార్యదర్శి ప్రణీత, క్షేత్ర సహాయకుడు సుంకరి సుధాకర్ మరియు గ్రామ కూలీలు పాల్గొన్నారు.

# జైనూర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు




**జైనూర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**

కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల్ కేంద్రంలోని బుధవారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, నాయకులు మాట్లాడుతూ దేశానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శమని,ఆయన చివరి రక్తం బొట్టు వరకు సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు, హిందు పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు ఆత్రం భీంరావ్, నాయకులు మేస్రం అంబాజీ రావు, కనక గంగారాం,ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వినూత్న తీర్పు



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీల్లో 7 మంది పట్టుబడ్డారు. పట్టుబడిన వారిని సోమవారం కోర్టులో హాజరు పరచగా వారు రెండు రోజులపాటు మంచిర్యాల ప్రభుత్వ హైస్కూల్ ను శుభ్రం చేయాలని ఫస్ట్ క్లాస్ జ్యుడీషిల్ మెజిస్ట్రేట్ ఉపనిషేద్వాని తీర్పునిచ్చారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు

### పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు





**వాంకిడి, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు మాజీ ఏమ్మెల్యే ఆత్రం సక్కు టీపీసీసీ జనరల్ సెక్రటరీ రవళి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ టౌన్ అధ్యక్షులు అనిల్ యువజన అధ్యక్షులు ప్రశాంత్ వారు మాట్లా డుతూ వీర శివాజీ సబ్బండ వర్గాలను(ఏ సీ్స ,ఎస్టీ ,బీసీ మరియు మైనారిటీ) వర్గాలను అన్నింటినీ కలుపుకొని పోరాటం చేశారు కాబట్టి నేడు సుస్థిరమైన సామ్రాజ్యమును స్థాపించారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసిన ఆనాటి వీర శివాజీ చూపించిన మార్గం అందరికీ ఆదర్శ ప్రాయం నేటికీ ఆచరణనీ యం. ఛత్రపతీ శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం తను ఎంతో పోరాటం చేశారు. మొఘలులను, ఎంతో మంది కరుడుగట్టిన రాజు ల్ని సైతం ఎదిరించి మట్టికరిపించారు. అంతే కాకుండా దేశం కోసం ప్రాణా లు సైతం అర్పించాలని మంచి మెస్సెజ్ ను ప్రజలకు ఇచ్చారు. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని కోరుకుంటున్నాను.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**బాసర ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి )**



ఘనంగా ఛత్రపతి శివా జీ మహారాజ్ జయంతి వేడుకలు.. వేడుకల్లో పాల్గొని షివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు... శివాజీ జ యంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపిన బాసర మా జీ సర్పంచ్ దయాల లక్ష్మణ్ రావ్,పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, కౌటా మాజీ సర్పంచ్ భోజరం పటేల్ లాబ్ది మాజీ సర్పంచ్ అమృత్ పటేల్, ఏ ఎం సి డైరెక్టర్ అల్జాపూర్ సుధాకర్, నా యకులు శ్యామ్ పటేల్ బాలపురం మ హేష్ బాల మల్కన్న యాదవ్, జిడ్డు మల్లయ్య యాదవ్, కృష్ణ.. పాల్గొన్నారు.

# జిల్లా గ్రామీణ సామాజిక సేవకుల సంఘం

**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి19**




గ్రామీణ వైద్యుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక బుధవారం హైదరాబాద్ పట్టణంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చొప్పరి శంకర్ మరియూ అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో జరిగింది. నూతన జిల్లా కమిటీ గ్రామీణ సామాజిక సేవకుల సంఘం అని నామకరణం చేస్తూ. జిల్లా అధ్యక్షునిగా జాడి దిలీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా ఇద్దరినీ ఎన్నుకున్నారు, ఒకరు కుమ్మరి రాజేశ్వర్,కనపర్తి వీరాచారి, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి దాస్, కోషాది కారిగా తౌటం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చంద్రగిరి శ్రీనివాస్,గౌరవాధ్యక్షులు గా జి.లక్ష్మణ్ గౌడ్, డి. లాహన్రాజ్, గౌరవ సలహాదారులుగా కనక ప్రభాకర్, లోనారే మధుకర్, నల్లా శ్రీనివాస్, వంగరి ప్రవీణ్, దిలీప్ బిశ్వాస్, ప్రచార కార్యదర్శిగా బీ.అర్జున్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ. గతంలో ఉన్న కమిటీ తొలగించిక్క రోజులైందని అందుకు అర్ ఎం పి వ్యవస్థ కుంటుపడుతున్నదని అందుకు రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక చాలా శుభ సూచకం అని అన్నారు. భవిష్యత్తులో జిల్లాలోని అన్ని మండలాల ను కలుపుకుని పనిచేస్తామని ఏ ఒక్క అర్ ఎం పి వైద్యునికి ఎలాంటి సమస్య ఉన్న ముందుకు వచ్చి జిల్లా కమిటీ అట్టి సమస్యను పరిష్కరించడానికి ఏళ్ల వేళలా ముందుంటామని నూతన కమిటీ లోని నాయకులుఎలాంటి బేషజలకు పోకుండా నిర్మలమైన మనస్సుతో మాకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి

**వాంకిడి, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి )**





వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి కార్యక్రమాన్ని బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పక్కన చిత్ర పాటలను ఏర్పాటు చేసి పుల మాలల అర్పించగా,నిర్వహించారు.అనంతరం నిర్మించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్, సమాజ్ క్రాంతి అఘాడి జిల్లా అధ్యక్షులు దుర్గం తిరుపతి భారతీయ బౌద్ధమసభ మండల అధ్యక్షులు జయరాం ఉప్రే, లు మాట్లా డుతూ చత్రపతి శివాజీ మహారాజ్ దేశ రక్షణకై స్వరాజ్యాన్ని స్థాపించడని, బహుజన రాజ్యం ఏర్పాటు చేసి ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించారని, మొఘల్ సామ్రాజ్యం పై దండెత్తి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించారు అని వారన్నారు. భారత భూమిని రక్షించడంలో తల్లి జిజియా భాయ్ ఆధ్వర్యంలో యుద్ధ నైపుణ్యంతో గరిల్ల యుద్ధంతో తన సామ్రాజ్యాన్ని విస్తరించరని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్ ,ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, సమాజా అధ్యక్షులు విలాస్ కోబ్రాగడే, మహాత్మ రాజేంద్రప్రసాద్, ఎస్ ఎస్ డి ఇంచార్జ్ దుర్గం సందీప్ ,కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు ప్రతాప్, అరుణ్, ఇంద్రజిత్, పాండు జి, రాజేశ్వర్, పెంటు, విజయ్, శ్రీధర్, రమేష్, వివేక్, బల్వంత్ ,దుర్గం దీపక్ , మ హేష్ ,జాడీ రమేష్, జాడీ రోషన్ , ప్రదీప్, పోచాలు, కమలా బా య్, మహానంద బాయి, దుర్గం సుదాం, అన్నారావు, పిప్పిరి వసంత్, విద్యాసాగర్, దేవాజి, దుర్గం చింటూ, శివాజీ, నూతన్, భారతీయ బౌద్ద మహా సభ, అంబేద్కర్ సంఘం , సిద్ధార్థ యువజన సంఘం, అబ్బాయి మహిళా మండలి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు

### కార్లు బైకులతో భారీ శోభయాత్ర

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)**



మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని చత్రపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తాండూర్ మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్దనుండి బుధవారం ఛత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా ఛత్రపతి మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు అనంతరం ఐ బి చౌరస్తా మాదారం చెక్పోస్ట్ మీదుగా బోయపల్లి బోడు కాసిపేట తాండూర్ ప్రధాన వీధుల గుండా శివాజీ మహారాజ్ చిత్రపటంతో శోభాయాత్ర కారు బైక్ ర్యాలీలు నిర్వహించారు.ధైర్యానికి ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పలువురు పేర్కొన్నారు సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు ఈ వేడుకలో చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ ఏ ముర్ల ప్రవీణ్ దుగ్యాల ప్రదీప్ రావు విష్ణు కళ్యాణ్ తిరుపతి దుర్గా చరణ్ ఏముర్ల ప్రదీప్ శ్రావణ్ విగ్నేష్ కుమార్ ప్రశాంత్ సాత్విక్ గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.